# ద్రావిడ విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (B.P.Ed) కోర్సు ప్రారంభం

**తేది:28.10.2017**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 28.10.2017న నూతనంగా Bachelor of Physical Education (B.P.Ed) రెండు సంవత్సరాల కోర్సును వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ద్రావిడ రాష్ట్రాల కూడియైన కుప్పం ప్రాంతంలో నందమూరి తారకరామారావు గారి ఆశయ సాధనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ద్రావిడ భాషల అభ్యున్నతి కొరకు ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని స్థాపించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో వర్శిటీలో బి.పి.ఎడ్ కోర్సును ప్రారంభించడం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి విద్యా సంస్థలోనూ విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవర్చుకోవడాని, మనసికోల్లాసం పొందటానికి దేహదారుఢ్యంతో ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామంతో పాటు ఆటలు ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎస్.కరీముల్లా మాట్లాడుతూ.... బి.పి.ఎడ్ కోర్సు ద్వారా క్రీడాభివృద్ధితో పాటు విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం మరియు విద్యార్థినీ విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.పెంచులయ్య, డీన్ ఆచార్య డి.శ్రీనివాసకుమార్, డీన్ జి.ఎల్.నారాయణప్ప, డీన్ ఆచార్య కె.శారద, ఫిజికల్ ఇన్స్ట్రక్టర్ నవీన్ కుమార్, వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


INAUGURATION
Of


BP.Ed